నమస్తే తెలంగాణ
నల్లగొండ
5 | నల్లగొండ, మంగళవారం 7 జనవరి 2025 | NALGONDA

గోదావరి జలాలతో నిండిన చెక్‌డ్యాం

ఆత్మకూరు(ఎం), జనవరి 6 : మండలంలోని కొరటికల్ – ఆత్మకూరు(ఎం) గ్రామాల మధ్య బిక్కేరు వాగుపై రూ.4కోట్లతో చెక్‌డ్యాం నిర్మాణం చేపట్టారు. ఇప్పుడది గోదావరి జలాలతో నిండి జలకళను సంతరించుకుంది. చెక్‌డ్యాం నిండడంతో చుట్టుపక్కల బోరు, బావుల్లో ఊట పెరుగుతుంది. దాంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

రైతు భరోసా బాకీ ₹3,000 కోట్లు

- గత యాసంగిలో రూ.650 కోట్లు
- వానకాలం రూ.1950 కోట్లు
- ప్రస్తుత యాసంగిలో రూ.390 కోట్లు
- ఎకరాకు రూ.7,500 ఇవ్వని ఫలితంగా రైతుకు నష్టం
- ప్రభుత్వ తీరుపై మండిపడుతున్న రైతాంగం
- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రోడ్లెక్కిన రైతులు

ఉమ్మడి జిల్లా రైతులకు సర్కారు టోకరా

వరంగల్ రైతు డిక్లరేషన్, ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన ఏడాదికి రూ.15వేల రైతుభరోసా హామీని తుంగలో తొక్కడం వల్ల ఉమ్మడి నల్లగొండ జిల్లా రైతులకు తీవ్రంగా నష్టపోతున్నారు. గతేడాది డిసెంబర్‌లో అధికారంలోకి రాగానే యాసంగి రైతు భరోసాను రూ.7,500 ఇస్తానని ఎన్నికల ప్రచారంలో ఊదరగొట్టిన విషయం తెలిసిందే. కానీ అధికారంలోకి వచ్చాక మాట తప్పడంతో నాటి నుంచి రైతులు పెట్టుబడి సాయం కోల్పోతూనే ఉన్నారు. గత యాసంగిలో రూ.7,500 చొప్పున కాకుండా కేసీఆర్ సర్కారు మాదిరిగానే రూ.5వేలతో సరిపెట్టారు. ఆ తర్వాత వానకాలం సీజన్‌లో మొత్తానికే ఎగనామం పెట్టారు. ప్రస్తుత యాసంగిలో రైతు భరోసాను రూ.6వేల ఇస్తామని నింపాదిగా ప్రకటించారు. ఇలా మొత్తం మూడు సీజన్లలో కలిపి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ ప్రకారం పరిశీలిస్తే ఉమ్మడి నల్లగొండ జిల్లా రైతాంగానికి రేవంత్‌రెడ్డి సర్కారు దాదాపు రూ.3వేల కోట్లు బాకీ పడినట్లైంది. కాంగ్రెస్ ప్రభుత్వ మోసంపై రైతులు మండిపడుతున్నారు. సోమవారం ఉమ్మడి జిల్లాలో చాలా చోట్ల రోడ్లపైకి వచ్చి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

– నల్లగొండ ప్రతినిధి, జనవరి 6 (నమస్తే తెలంగాణ)

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కేసీఆర్ సర్కార్ హయాంలో చివరిసారిగా 2023 వానకాలంలో రైతుబంధు అమలు చేశారు. అది వరుసగా 11వ సీజన్ పంట పెట్టుబడి సాయం అవడం విశేషం. ఆ సమయంలో ఉమ్మడి జిల్లాలో సుమారు 26 లక్షల ఎకరాలకు సంబంధించిన 11 లక్షల మంది రైతులకు రూ.1,250 కోట్లను అందించారు. అదే ఏడాది ఎన్నికల సమయంలోనూ యాసంగి రైతుబంధు అమలుకు కేసీఆర్ ప్రభుత్వం సిద్ధం కాగా, కాంగ్రెస్ నేతలు అడ్డుకున్నారు. ఆ సీజన్‌లో సైతం 1,300 కోట్ల రూపాయల పెట్టుబడి సాయం అందించేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. కానీ కల్లబొల్లి, మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. రైతులంతా ఎన్నికల్లో చెప్పినట్లుగా రూ.7,500 పెట్టుబడి సాయంగా అందుతుందని ఆశ పడ్డారు. కానీ వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం నాలుక మడత వేయడంతో ఆశలు ఆడియాశలయ్యాయి. దాంతో ఆ సీజన్‌లో కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన మాదిరిగానే ఎకరాకు రూ.5వేలు మాత్రమే ఇచ్చారు. అందులోనూ కొందరికి ఎగ్గొట్టారు. వానకాలం సీజన్ నుంచి అందరికీ ఇస్తామని చెప్పి అప్పటివరకు తప్పించుకోగలిగారు. వానకాలం సీజన్ మొదలైన నాటి నుంచి కొత్త డ్రామాలు మొదలుపెట్టి సబ్ కమిటీ ఏర్పాటు, అభిప్రాయ సేకరణ వంటి సాకులతో సీజన్ అంతా కాలయాపన చేశారు. ఇంతలో యాసంగి సీజన్ రానే వచ్చింది. వానకాలం సీజన్ రైతుభరోసా గురించి వదిలేసి యాసంగికి ఇస్తామంటూ కొత్త పల్లవి మొదలుపెట్టారు. దీన్ని కూడా సాగదీస్తూ చివరకు రూ.6వేల ఇవ్వగలమని చావు కబురు చల్లగా చెప్పారు. ఇలా మొత్తంగా మూడు సీజన్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎగనామం పెట్టిన రైతుభరోసా విలువ ఉమ్మడి జిల్లాలో రూ.3వేల కోట్లుగా ఉండడం గమనార్హం.

గత యాసంగిలో రూ.650 కోట్లు

గత ఏడాది యాసంగిలో ఎకరాకు రూ.7,500 రూపాయల చొప్పున ఇచ్చి ఉంటే ఉమ్మడి జిల్లా రైతులకు రూ.1,950 కోట్ల పంట పెట్టుబడి సాయంగా అందాల్సి ఉంది. కానీ కేసీఆర్ సర్కార్ మాదిరిగానే రూ.5వేల చొప్పున ఇవ్వడంతో రూ.1,300 కోట్లకు అటూఇటూగానే రైతులకు అందింది. దాంతో ఒక్కో ఎకరం మీద రైతులు రూ.2500 నష్టపోయారు. ఇలా ఉమ్మడి జిల్లా రైతులందరికీ కలిపి సుమారుగా రూ.650 కోట్లను ప్రభుత్వం ఎగనామం పెట్టినట్లు స్పష్టమవుతున్నది. జరిగిన జరిగింది అనుకుంటే గత వానకాలంలో రైతుభరోసా ఊసే ఎత్తలేదు. పెద్ద రైతులకు, ఉద్యోగులకు, ఐటీ చెల్లింపుదారులకు, పెన్షనర్లకు పెట్టుబడి సాయం అక్కర లేదంటూ.... భూమి విస్తీర్ణానికి పరిమితి విధిస్తామంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రుల సబ్ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సబ్ కమిటీ అభిప్రాయాల సేకరణ పేరుతో కొన్ని జిల్లాల్లో పర్యటించింది. ఇలా వివిధ రకాలుగా కాలయాపన చేస్తూ వచ్చారు. తీరా వానాకాలం సీజన్ ముగింపునకు వచ్చే సరికి రైతుభరోసాపై చేతులెత్తేశారు.

ఈ యాసంగిలో రూ.400 కోట్ల కోత

ఈ నెల 26 నుంచి యాసంగి రైతుభరోసాను అమలు చేస్తామని శనివారం నాటి క్యాబినేట్‌లో నిర్ణయం చేశారు. కాగా, ముందు చెప్పినట్లు రూ.7,500 కాకుండా ఎకరాకు 6వేల రూపాయలే ఇస్తామని ప్రకటించారు. దాంతో ఒక్కో ఎకరంపై రైతులు రూ.1,500 రూపాయల పెట్టుబడి సాయాన్ని కోల్పోవాల్సి వస్తున్నది. దీని వల్ల ఉమ్మడి జిల్లా రైతులకు అందాల్సిన పెట్టుబడి సాయంలో సుమారు రూ.400 కోట్లకు కోతపడినట్లైంది. సాగు యోగ్యం కాని భూముల ఎరివేత పేరుతో మరింత కుదించేందుకు ప్రభుత్వం యత్నిస్తున్నట్లు తెలుస్తున్నది. ఇలా ఎంత వీలైత అంత కోత పెట్టేందుకు ప్రభుత్వం చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేస్తుండడంపై రైతులు తీవ్రంగా మండిపడుతున్నారు. రేవంత్ సర్కారు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పెద్దఎత్తున రోడ్లపైకి వస్తున్నారు. సోమవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో ఆందోళనకు దిగారు. ఎకరాకు ఏడాదికి రూ.15వేల పెట్టుబడి సాయం ఇవ్వకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

వానకాలంలో రూ.1,950 కోట్లు

గత వానకాలం సీజన్‌లో కేసీఆర్ సర్కారు నాటి లెక్కల ప్రకారం చూస్తే ఉమ్మడి జిల్లాలోని 26లక్షల ఎకరాలకు గానూ 11 లక్షల మంది రైతులకు రైతుభరోసా అందాలి. కాంగ్రెస్ చెప్పిన ప్రకారంగా ఒక్కో సీజన్‌కు రూ.7,500 చొప్పున లెక్కేస్తే ఉమ్మడి జిల్లా రైతులకు సుమారుగా రూ.1,950 కోట్లు పెట్టుబడి సాయంగా దక్కాలి. కానీ ఆ సీజన్‌లో రైతుభరోసాకు మొత్తానికే ఎగనామం పెట్టారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 2018 వానకాలం నుంచి రైతుబంధు పథకానికి శ్రీకారం చుట్టి నిరాటంకంగా అమలు చేస్తూ వచ్చారు. వరుసగా 11 సీజన్లలో సాగుతో సంబంధం లేకుండా పట్టాదారు పాస్‌పుస్తకం ఉన్న ప్రతి రైతు ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ చేశారు. ఇలా మొత్తం ఉమ్మడి నల్లగొండ జిల్లా రైతుల ఖాతాల్లో రూ.11,700 కోట్లు రైతుబంధు డబ్బులు పడ్డాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే మొత్తం పథకాన్నే నిలిపివేసి రైతులకు మొండి చేయి చూపింది.

తేలిన ఓటర్ల లెక్క

నల్లగొండ జిల్లాలో ఓటర్లు 15,06,236

- అత్యధికంగా దేవరకొండలో 2,64,430 మంది
- అత్యల్పంగా మిర్యాలగూడలో 2,37,561
- ఓటరు జాబితాను ప్రకటించిన ఎన్నికల సంఘం

నల్లగొండ, జనవరి 6 : నల్లగొండ జిల్లాలో 15,06,236 మంది ఓటర్లు ఉన్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. అత్యధికంగా దేవరకొండ నియోజక వర్గంలో, అత్యల్పంగా మిర్యాలగూడ నియోజక వర్గంలో ఉన్నట్లు పేర్కొంది. మొత్తంగా పురుషులు 7,42,559 మంది ఉండగా, మహిళలు 7,63,550 మంది ఉన్నారు. ఇతరులు 127 మంది ఉన్నారు. ఆయా నియోజక వర్గాల్లో 543 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సోమవారం బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాలమాయాదేవి ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో ఓటరు జాబితాను విడుదల చేశారు. జాబితాను జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలు, తాసీల్దార్, ఆర్డీఓ కార్యాలయాల్లో ప్రచురించాలని ఆమె ఆదేశించారు. ఓటరు జాబితా విడుదల తర్వాత ఆమె మట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సవరణలో భాగంగా సోమవారంతో తుది ఓటరు జాబితా పూర్తి అయినప్పటికీ 18 ఏండ్లు నిండిని ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్, ఆర్డీఓలు పాల్గొన్నారు.

నల్లగొండ జిల్లా ఓటర్లు ఇలా...

నియోజకవర్గం	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
దేవరకొండ	1,32,611	1,31,800	19	2,64,430
నాగార్జున సాగర్	1,16278	1,21,300	19	2,37,597
మిర్యాలగూడ	1,16,222	1,21,313	26	2,37,561
నల్లగొండ	1,22,222	1, 29,133	56	2,51,411
మునుగోడు	1,29,235	1,30,688	3	2,59,926
నకిరేకల్	1,25,991	1,29,316	4	2,55,311
మొత్తం	7,42,559	7,63,550	127	15,06,236

సూర్యాపేట జిల్లా ఓటర్లు

హుజూర్‌నగర్ నియోజకవర్గం

మండలం	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
నేరేడుచర్ల	17,316	18,483	1	35,800
పాలకీడు	10,286	11,037	0	21,323
మఠంపల్లి	18,253	19,290	1	37,544
మేళ్లచెర్వు	16,650	17,451	1	34,102
చింతలపాలెం	3,058	13,649	0	26,734
హుజూర్‌నగర్	24,490	26,424	7	50,921
గరిడేపల్లి	22,583	24,096	7	46,686
మొత్తం ఓటర్లు	1,22,663	1,30,430	17	2,53,110

కోదాడ నియోజక వర్గం

మండలం	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
మోతె	18,745	19,071	5	37,821
మునగాల	17,626	18,604	0	36,230
చిలుకూరు	15,836	16,874	0	32,710
అనంతగిరి	12,488	13,276	1	25,765
కోదాడ	43,346	46,775	13	90,134
నడిగూడెం	12,109	12,447	1	24,587
మొత్తం ఓటర్లు	1,20,150	1,27,077	20	2,47,247

సూర్యాపేట నియోజకవర్గం

మండలం	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
సూర్యాపేట	61,112	65,413	4	1,26,529
పెన్‌పహాడ్	16,566	17,345	0	33,911
చివ్వెంల	20,626	21,559	10	42,195
ఆత్మకూర్(ఎస్)	21,695	22,107	0	43,802
మొత్తం ఓటర్లు	1,19,999	1,26,424	14	2,46,437

తుంగతుర్తి నియోజకవర్గం

మండలం	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
మోత్కూరు	13,529	13,842	0	27,371
అడ్డగూడూరు	11,295	11,680	0	22,975
శాలిగౌరారం	19,889	20,392	3	40,284
జాజిరెడ్డిగూడెం	12,110	12,387	0	24,497
నూతనకల్	14,429	14,489	0	28,918
మద్దిరాల	12,546	12,697	0	25,243
తుంగతుర్తి	17,200	17,185	0	34,385
నాగారం	12,144	12,438	3	24,585
తిరుమలగిరి	16,512	16,587	0	33,099
మొత్తం ఓటర్లు	1,29,654	1,31,697	6	2,61,357

సూర్యాపేట జిల్లాలో 10,08,151

- పురుష ఓటర్లు 4,92,466, మహిళలు 5,15,628 మంది
- అత్యధికంగా తుంగతుర్తి నియోజకవర్గంలో 2,61,357
- అత్యల్పంగా సూర్యాపేటలో 2,46,437
- స్థానిక సంస్థల ఎన్నికలకు ఇదే ఓటర్ల జాబితా

సూర్యాపేట, జనవరి 6 : సూర్యాపేట జిల్లాలో 10,08,151 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు ప్రకటించారు. ఇందులో పురుషులు 4,92,466, మహిళలు 5,15,628, ఇతరులు 57 మంది ఉన్నారు. తుది జాబితాను కలెక్టరేట్, ఆర్డీఓ, తాసీల్దార్ కార్యాలయాలు, జిల్లావ్యాప్తంగా 1,205 పోలింగ్ కేంద్రాల వద్ద ప్రదర్శించనున్నారు. అక్టోబర్‌లో విడుదల చేసిన ముసాయిదా జాబితాలో 10,04,284 మంది ఓటర్లు ఉండగా, ఇప్పుడు కొత్తగా 3,867 మంది ఓటు హక్కును పొందారు. వీరంతా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. అత్యధికంగా తుంగతుర్తి నియోజరవర్గంలో 2,61,357, అత్యల్పంగా సూర్యాపేట నియోజక వర్గంలో 2,46,437 మంది ఓటర్లు ఉన్నారు.

రైతులను నట్టేట ముంచుతున్న కాంగ్రెస్

- అందరికీ అన్నీ ఇస్తామని చెప్పి ఇప్పుడు అసలుకే ఎసరు
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంపీ బడుగుల

సూర్యాపేట టౌన్, జనవరి 6 : మార్పు తెస్తాం.. సంక్షేమ పథకాలకు డబ్బులు పెంచుతాం అంటూ అన్ని వర్గాల ప్రజలు, రైతులను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు అందరినీ నట్టేట ముంచుతున్నదని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్యయాదవ్ మండిపడ్డారు. ఎన్నికలకు ముందు రైతులకు పంట పెట్టుబడి సాయం 15 వేలు ఇస్తామని చెప్పి నేడు మాట మార్చి 12వేలు అనడం అన్యాయమన్నారు. ప్రభుత్వ ప్రకటనను నిరసిస్తూ సోమవారం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బడుగుల మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కొర్రీలు పెట్టి రైతుభరోసాను ఎగ్గొట్టేందుకు కుట్ర చేస్తున్నదన్నారు. రుణమాఫీ కూడా సగం మందికి రైతులకు అందలేదని విమర్శించారు. రాష్ట్రంలో కోటీ 48లక్షల ఎకరాల భూమి ఉంటే 70లక్షల మంది రైతులు ఉన్నారని, వారందరికీ కేసీఆర్ రైతుబంధు ఇస్తే రేవంత్‌రెడ్డి వచ్చి సగం మందికి కూడా ఇచ్చేందుకు సిద్ధంగా లేడని దుయ్యబట్టారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చినట్టే రైతులందరికీ పంట పెట్టుబడి సాయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల నుంచి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, ఆ పట్టణ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు సవరాల సత్యనారాయణ, బూర బాలసైదులు, జిల్లా నాయకులు గండూరి ప్రకాశ్, బత్తుల రమేశ్, ఆకుల లవకుశ, రాచకొండ కృష్ణ, జానకిరాం, కిషన్ పాల్గొన్నారు.

సూర్యాపేటలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న మాజీ ఎంపీ బడుగుల, బీఆర్ఎస్ నాయకులు

బుక్కెడు బువ్వ పెట్టండయ్యా!

- వృద్ధాప్యంలో కొడుకులను వేడుకుంటున్న తల్లి
- ప్రజావాణిలో అధికారులకు వినతి

కలెక్టరేట్‌లో మిర్యాల లక్ష్మమ్మ

యాదాద్రి భువనగిరి, జనవరి 6 (నమస్తే తెలంగాణ) : 'బిడ్డా.. ఉన్న ఇల్లు మీకే రాసిచ్చిన. ఇప్పుడు ఉండడానికి ఇంత జాగ కూడా లేదు. ఏడ తినాలి? ఏడుండాలి..? రోడ్డుమీదే ఉంటున్న. అయ్యలార్లా.. బుక్కెడు బువ్వ పెట్టండి.. పట్టించుకోండయ్యా' అంటూ ఓ అవ్వ వేడుకున్నంటున్నది. నడవలేని పరిస్థితిలో ఉన్న వీల్‌చైర్‌లో వచ్చిన ఆమెను ఓ వ్యక్తి చిన్నపిల్లలా కలెక్టరేట్ లోపలికి చేతుల్లో ఎత్తుకుని రాగా, ప్రజావాణిలో ఉన్నతాధికారుల ఎదుట తన ఆవేదనను వ్యక్తం చేసింది. యాదాద్రిభువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామానికి చెందిన మిర్యాల లక్ష్మమ్మకు ముగ్గురు కుమారులు. ఆమెకు ఓ ఇల్లు ఉండగా.. ముగ్గురు కొడుకులకు గిఫ్ట్ డీడ్ చేసింది. నెలకో కొడుకు దగ్గర ఉండేలా పెద్ద మనుషులు ఒప్పందం చేశారు. ఒక్కొక్కరు నెలకు వెయ్యి చొప్పున మూడు వేల రూపాయలు తల్లి ఖర్చులకు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇంత వరకు బాగానే ఉన్నా ఇప్పుడు ఎవరూ పట్టించుకోవడం లేదని ఆ తల్లి యాదాద్రి భువనగిరి కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజావాణికి వచ్చింది. తన బాగోగులు చూడని కొడుకుల నుంచి తన ఇంటి రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసి, తనకు న్యాయం చేయాలని వేడుకున్నది.

డబుల్ బెడ్రూమ్ ఇండ్లను అప్పగించండి

- నల్లగొండలో లబ్ధిదారుల ఆందోళన
- పది రోజుల దీక్షను ప్రారంభించిన సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి

నల్లగొండలో దీక్ష చేస్తున్న డబుల్ బెడ్రూమ్ ఇండ్ల లబ్ధిదారులు, సీపీఎం నాయలు

రామగిరి, జనవరి 6 : నల్లగొండ పట్టణంలోని నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇండ్లను లాటరీ ద్వారా ఎంపిక చేసిన వారికి వెంటనే అప్పగించాలని డిమాండ్ చేస్తూ లబ్ధిదారులు ఆందోళనకు దిగారు. డబుల్ బెడ్రూమ్ ఇండ్ల పోరాట సాధన కమిటీ ఆధ్వర్యంలో గడియారం సెంటర్‌లో చేపడుతున్న పది రోజు రిలే నిరాహార దీక్షను సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది దాటినా, నిర్మాణం పూర్తయి సిద్ధంగా ఉన్న ఇండ్లను అర్హులైన పేదలకు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. 48వ వార్డులో లాటరీ పద్ధతిలో లబ్ధిదారులను గుర్తించినా ఇప్పటికీ డబుల్ బెడ్రూమ్ ఇండ్లు కేటాయించలేదని, ఇకనైనా స్పందించి వెంటనే అప్పగించాలని డిమాండ్ చేశారు. దీక్షల్లో ఆ పార్టీ నాయకులు సయ్యద్ హశం, దండెంపల్లి సత్తయ్య, ఎండీ సలీం, తుమ్మల పద్మ, కోట్ల అశోక్‌రెడ్డి, కల్లూరి లక్ష్మి పాల్గొన్నారు.

కూలీ రేట్ల పెంపుపై జీఓ విడుదల చేయాలి

- కలెక్టరేట్ ఎదుట హమాలీ కార్మికుల ధర్నా

నల్లగొండ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న హమాలీలు

నల్లగొండ, జనవరి 6 : హమాలీ కూలీ రేట్లు పెంచాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పౌర సరఫరాల హమాలీ కార్మికులు సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ రెండు సంవత్సరాలకు ఒకసారి సివిల్ సప్లయ్ హమాలీ కార్మికుల కూలీ రేట్లు పెంచాల్సి ఉన్నప్పటికీ అదికారులు పట్టించుకోవడం లేదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలి పెంచాలని డిమాండ్ చేశారు. సివిల్ సప్లయ్ అధికారులు వెంటనే పెంచిన రేట్లకు సంబందించిన జీఓను విడుదల చేయాలన్నారు. గత అగ్రిమెంట్ పూర్తి అయినప్పటికీ కాలం గడుపుతూ పట్టించుకోవడం లేదని, 26 రూపాయల నుంచి రూ.29కి పెరిగిన రేట్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి కార్మికుడికీ రూ.10లక్షల బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. అనంతరం కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతి పత్రం అందచేశారు. కార్యక్రమంలో సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొనకొండ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, భద్రయ్య, ఆంజనేయులు, నాగరాజు, వెంకటయ్య, లింగయ్య, జానయ్య, మహేశ్, నాగయ్య, క్రిష్ణయ్య పాల్గొన్నారు.